# నమాజ్ చదివె పధ్ధతి

నమాజు సమయం అయిన తరువాత ముందుగా వుదూ చేయాలి అనగా నేను వుదూ చేస్తున్నాను ఖుర్బతన్ ఇలల్లాహ్ అని నోటితో చెబుతూ లేదా మనసులో అనుకుంటూ ముఖాన్ని తల వెంట్రుకలు మొదలయ్యే భాగం నుండి గడ్డం వరకు రెండు సార్లు, కుడి చేయిని మొచేయి నుండి వ్రేళ్ళవరకు రండు సార్లు మరియు అలాగే ఎడమ చేయిని రెండు సార్లు కడగాలి, ఆ తరువాత కుడిచేయిని తలపాపట లో అలాగే కుడి చేతితో కుడి కాలువేళ్ళభాగం నుండి ఎత్తుభాగం వరకు అలాగే ఎడమ చేతిలో ఎడమ కాలు వ్రేళ్ళభాగం నుండి ఎత్తుభాగం వరకు మసాహ్(తాకాలి) చేయాలి.

ప్రతీ రోజు చదవ వలసిన నమాజులు ఐదు అవి:

1. నమాజే ఫజ్ర్(సూర్యుడు ఉదయించక ముందు చదవ వలసిన నమాజ్) 2 రకాతులు

2. నమాజే జొహ్ర్(మధ్యానం చదవ వలసిన నమాజ్) 4 రకాతులు

3. నమాజే అస్ర్ (నమాజే జొహ్ర్ తరువాత చదవ వలసిన నమాజ్) 4 రకాతులు

4. నమాజే మగ్రిబ్ (సూర్యాస్తమం తరువాత చదవ వలసిన నమాజ్) 3 రకాతులు

5. నమాజే ఇషా॰ (నమాజే మగ్రిబ్ తరువాత చదవ వలసిన నమాజ్) 4 రకాతులు

నమాజ్ సమయం అయిన తరువాత ముందుగా ఆజాన్ ఇవ్వాలి,

## అజాన్

| | |
|---|---|
| అల్లాహు అక్బర్ | 4 సార్లు |
| అష్హదు అల్ లా ఇలాహ ఇల్లల్ ల్లాహ్ | 2 సార్లు |
| అష్హదు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్ | 2 సార్లు |
| అష్హదు అన్న అలియ్యన్ వలియుల్లాహ్ | 2 సార్లు |
| హయ్యా అలస్సలాహ్ | 2 సార్లు |
| హయ్యా అలల్ ఫలాహ్ | 2 సార్లు |

| | |
|---|---|
| హయ్యా అలా ఖైరిల్ అమల్ | 2 సార్లు |
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| లా ఇలాహ ఇల్లల్ ల్లాహ్ | 2 సార్లు |

ఆ తరువాత ఇఖామహ్ ఇవ్వాలి

## ఇఖామహ్

| | |
|---|---|
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| అష్హదు అల్ లా ఇలాహ ఇల్లల్ ల్లాహ్ | 2 సార్లు |
| అష్హదు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్ | 2 సార్లు |
| అష్హదు అన్న అలియ్యన్ వలియుల్లాహ్ | 2 సార్లు |
| హయ్యా అలస్సలాహ్ | 2 సార్లు |
| హయ్యా అలల్ ఫలాహ్ | 2 సార్లు |
| హయ్యా అలా ఖైరిల్ అమల్ | 2 సార్లు |
| ఖద్ ఖామతిస్సలాహ్ | 2 సార్లు |
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| లా ఇలాహ ఇల్లల్ ల్లాహ్ | 1 సార్లు |

## నమాజ్ లో తప్పకుండా చేయవలసిన పనులు

ముందుగా ఏ నమాజ్ అయితే చదవాలి అని అనుకుంటున్నారో దాని నియ్యత్ చేయాలి ఉదాహరణకి “నమాజే ఫజ్ర్ పఢ్తా హు (ఆడవారయితే ఫఢ్తీ హు) వాజిబ్ ఖుర్బతన్ ఇలల్లాహ్” (నియ్యత్ ను నోటితో చెప్పనవసరం లేదు మనసులో కూడా అనుకోవచ్చు). ఆ తరువాత సూరయే అల్ హంద్ చదవాలి

## సూరయే అల్ హంద్

سوره الحمد

**బిస్మల్లా హిర్రహ్మా నిర్రహీమ్, అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, అర్రహ్మానిర్రహీమ్, మాలికి యౌమిద్దీన్, ఇయ్యాక న'బుదు వ ఇయ్యాక నస్తయీన్, ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్, సిరాతల్లదీన అన్ అంత అలైహిమ్ గైరిల్ మగ్జూబి అలైహిమ్ వలద్దాల్లీన్.**

సూరయే అల్ హంద్ చదవిన తరువాత సూరయే ఇన్నా అన్‌జల్‌నా లేదా కౌసర్ చదవాలి.

సూరయే ఇన్నా అన్‌జల్‌నా

سوره قدر

**బిస్మల్లా హిర్రహ్మా నిర్రహీమ్, ఇన్నా అన్‌జల్‌నాహు ఫీ లైలతిల్ ఖద్ర్, వమా అద్రాక మా లైలతుల్ ఖద్ర్, లైలతుల్ ఖద్రి ఖైరుమ్ మిన్ అల్ఫి షహ్ర్, తనజ్జలుల్ మలాయికతు వర్రూహు ఫీహా బి ఇజ్ని రబ్బిహిమ్ మిన్ కుల్లి అమ్ర్, సలామున్ హియ హత్తా మత్‌లయిల్ ఫజ్ర్.**

సూరయే కల్ కౌసర్

سوره الكوثر

**బిస్మల్లా హిర్రహ్మా నిర్రహీమ్, ఇన్నా అ 'తైనా కల్ కౌసర్, ఫసల్లి లి రబ్బిక వన్‌హర్, ఇన్న ష 'నిఅక హువల్ అబ్‌తర్.**

అల్ హంద్ మరియు ఏదైనా ఒక సూరా చదివిన తరువాత రూకూ (అనగా క్రింద చూపినట్లు వంగడం) చేయాలి. అలా వున్నప్పుడు ఇలా అనాలి :



**సుబ్‌హాన రబ్బియల్ అజీమి**

**వబి హందిహ్**



رُكوع

سُبْحَانَ رَبِّيَ الْعَظِيمِ وَ بِحَمْدِهِ

ఆ తరువాత నిలబడి క్రింద చూపిన విధంగా సజ్దా లో కి వెళ్ళి ఇలా అనాలీ :



**సుబ్‌హాన రబ్బియల్**

**అ'లా వబి హందిహ్.**

سَجده

سُبْحَانَ رَبِّيَ الْاَعْلٰى وَبِحَمْدِهِ



ఇలా చదివిన తరువాత కూర్చొని మరళ సజ్దా చేయాలీ. అందులోను మరళ అదే వాక్యాన్ని చదవాలీ.

ఇలా మొదటి రక్‌అత్ పూర్తి అవుతుంది.

ఆ తరువాత నిలబడి సూరయే అల్ హంద్ మరియు సూరయే ఖుల్ హు వల్లాహుఅహద్

(سوره اخلاص) (సూరయే ఖుల్ హు వల్లాహుఅహద్)

**బిస్మల్లా హిర్రహ్మా నిర్రహీమ్, ఖుల్ హు వల్లాహు అహద్, అల్లాహుస్సమద్, లమ్ యలిద్ వ లమ్ యూలద్, వ లమ్ యకుల్లహు కుఫువన్ అహద్.**

చదివి ఖునూత్ ఇలా చదవాలి:

**ఖునూత్:**



**రబ్బనా ఆతినా ఫిద్దుని**

**హసనహ్, వ ఫిల్ ఆఖిరతి**

**హసనహ్, వ ఖినా అజాబన్నార్**

قنوت



رَبَّنا آتِنا فِی الدُّنیا حَسَنَةً

وَ فِی الآخِرَةِ حَسَنَةً

وَقِنا عَذابَ النّارِ

«ویا۳مرتبه صلوات»

ఆ తరువాత రుకూ మరియు సజ్దా చేసి క్రింద చూపించినట్లు కూర్చొని తషహ్హుద్ చదవాలి:

**అష్హదు అల్ లో ఇలాహ ఇల్లల్ ల్లాహు**

**వహ్దహూ లా షరీక లహ్, వ అష్హదు**



**అన్న ముహమ్మదన్ అబ్దుహు వ**

**రసూలుహ్, అల్లాహుమ్మ సొల్లి అలా**

**ముహమ్మదివ్ వ ఆలి ముహమ్మద్**

## تَشَهُّد



اَلْحَمْدُلِلّٰهِ اَشْهَدُ اَنْ لَااِلٰهَ اِلَّا اللّٰهُ
وَحْدَهُ لَاشَرِيكَ لَه وَ اَشْهَدُ اَنَّ
مُحَمَّداً عَبْدُهُ وَ رَسُولُه
اَللّٰهُمَّ صَلِّ عَلىٰ مُحَمَّدٍ وَّآلِ مُحَمَّد.

తషహ్హుద్ చదివిన వెంటనే క్రింద వ్రాయబడ్డ సలామును చదవాలి



**అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహ్, అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్, అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వ బరకాతుహ్.**

## سلام



اَلسَّلَامُ عَلَيْكَ اَيُّهَا النَّبِيُّ وَ رَحْمَةُ اللّٰهِ وَبَرَكَاتُه
اَلسَّلَامُ عَلَيْنَا وَعَلىٰ عِبَادِ اللّٰهِ الصَّالِحِين
اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللّٰهِ وَبَرَكَاتُه

ఇంతటితో రెండవ రక్అత్ కూడా పూర్తి అవుతుంది.

ఒక వేళ మూడు లేదా నాలుగు రక్అతుల నమాజ్ చదవాలనుకుంటే తషహ్హుద్ తరువాత సలామ్ చదవకుండా నిలబడి ఈ క్రింద వ్రాయబడిన దానిని మూడు సార్లు చదవాలి :

تسبیحات اربعہ

సుబ్హానల్లాహి వల్ హందు లిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్.

నమాజ్ అఖరిలో తషహ్హుద్ మరియు సలామ్ చదివి నమాజ్ ను పూర్తి చేయాలి.

## నమాజ్ లో ముస్తహబ్ ప్రస్తావనలు

రుకూ నుండి నిలబడుతూ ఇలా అనాలి : సమిఅల్లాహు లిమన్ హమిదహ్,

రెండు సజ్దాల మధ్య కూర్చున్నప్పుడు ఇలా అనాలి : **అస్తగ్ ఫిరుల్లాహ రబ్బీ వ అతూబు ఇలైహ్**,

సజ్దాల తరువాత పైకి నిలబడే టప్పుడు ఇలా అనాలి : **బి హౌలిల్లాహి వ ఖువ్వతిహీ అఖూము వ అఖ్వుద్**.

నమాజ్ పూర్తి అయిన తరువాత (అదీ రెండు రక్అతుల నమాజు కానివ్వండీ లేదా మూడూ లేదా నాలుగు రక్అతుల నమాజు కానివ్వండి) తస్బీహే హజ్రతే జహ్రా సలాముల్లాహ్ అలైహా చదవాలి అనగా

అల్లాహు అక్బర్ 34 సార్లు

అల్ హందు లిల్లాహ్ 33 సార్లు

సుబ్హానల్లాహ్ 33 సార్లు